శ్రీ వరలక్ష్మీ వ్రత
పురాణోక్త విధానము



స్మార్తవిద్యా భారతి

బ్రహ్మశ్రీ ముట్నూరి దుర్గానాగేశ్వర శాస్త్రి


ఓం
ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం । భర్గో దేవస్య ధీమహి । ధియో యోనః ప్రచోదయాత్ ।

శ్రీ వరలక్ష్మీవ్రత
పురాణోక్త విధానము



సఙ్కలయిత

స్మార్తవిద్యా భారతి

బ్రహ్మశ్రీ ముట్నూరి దుర్గానాగేశ్వర శాస్త్రి

శ్రీ వరలక్ష్మీ వ్రత పురాణోక్త విధానము

ముద్రణ: ఆగష్టు 2023
ప్రతులు: 100

గ్రంథ ప్రాప్తిస్థానము:
ముట్నూరి శ్రీనివాస్
డోర్ నెం. 23 / 151, బ్రాహ్మణ అగ్రహారము
రామానాయుడు పేట
మచిలీపట్నము – 521001
ఫోన్: +91 94407 41987

ముఖచిత్రం: కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మి
రూపకల్పన: విట్టుబాబు, హైదరాబాద్ ✆ 8555082034
ముద్రణ: Karshak Art Printers
40, APHB, usmania university road,
Vidyanagar, Hyderabad - 500044

శ్రీ రామ

శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ వరలక్ష్మీవ్రత పురాణోక్త విధానము

సమకూర్చు కొనవలసిన వస్తువులు:

1. పసుపు, కుంకుమ, సిందూరము.
2. తములపాకులు 50, వక్కలు 50, మామిడి మండలు, లేత మామిడి ఆకులు. కొబ్బరికాయలు 5, అరటిపళ్ళు 50.
3. చక్కెర, వడపప్పు, బెల్లపు పానకము.
4. ఒక పుష్పమాల మఱియు విడిగా పూలు: ఎరుపు, పసుపు, తెలుపు, నీలము మొదలగు రంగు పూలు మందార, చామంతి, కనకాంబరము మొదలయినవి. సువాసన గల పూలు మల్లియ, జాజి, గులాబి మొదలయినవి. కలువలు, తామరలు. బంతి పనికిరాదు. మారేడు దళములు ప్రశస్తము.
5. అక్షతలు: పసుపు, గంధము కలిపిన అక్షతలు. (ముందుగా బియ్యమును కడిగి ఆరబెట్టి ఎండిన తరువాత పసుపు, గంధము కలిపి ఆరబెట్ట వలయును. బియ్యము నూక కారాదు)
6. కలశ పాత్రలు: కలశాలకై రెండు చిన్న చెంబులు, ఒక పెద్ద చెంబు (రాగి లేదా ఇత్తడి లేదా కంచు, లేదా వెండి లేదా బంగారముతో చేయబడినవి. ఇతరములు కూడదు)
7. పూజా పీఠము: పూజకు ఉపయోగించే పెద్ద పీఠము (రాగి లేదా ఇత్తడి లేదా కంచు లేదా వెండి, లేదా బంగారముతో చేసినది. కుదరకపోతే చెక్కది. ఇతరములు కూడదు)
8. అమ్మవారికి వస్త్రములు: చీర, రవికె. ఏ రంగయినా ఫర్వాలేదు. ఎరుపువి ఆచారము. అంచులు గలవి కావాలి. నూలు లేదా పట్టువి ప్రశస్తము.

9. **యజ్ఞోపవీతము & వస్త్రము** : పత్తితో పూసల దండలాగా చేసి మధ్య మధ్యలో గంధము, కుంకుమతో అలంకరింపబడినవి- రెండు. పత్తి ముక్కలు గంధము, కుంకుమ అంటించినవి- నాలుగు.

10. **రత్నాలు. స్వర్ణాభరణాలు. కంఠసూత్రము:** పసుపు పూసిన మంగళ సూత్రపు త్రాడు. దానికి ఒక పసుపుకొమ్ము లేదా రెండు బంగారు బిళ్ళలయినా కట్టవలయును. లేదా బంగారు మంగళ సూత్రం.

11. **తోరములు:** తొమ్మిది దారాలతో, తొమ్మిది ముడులతో చేసిన తొమ్మిది పసుపు తోరములు.

12. **ధూప దీప సామాగ్రి:** కర్పూరము, సాంబ్రాణి లేదా అగరువత్తులు, ఆవునేయి (లేదా నువ్వుల నూనె), వత్తులు. 2 దీపారాధన కుందులు, హారతి పాత్ర. అగ్గిపెట్టె. (దీపారాధన కుందిలో ఆవు నేయి నింపి ఒక బొడ్డు వత్తి, రెండు అడ్డవత్తులు వేసి ఉంచవలెను). వేర్వేరుగా రెండు ప్రమిదలలో ఓకే ఒక నిలువు వత్తిని వేసి ఆవునేయి పోసి ఉంచవలెను (దీప దర్శనమునకు).

13. **జలము:** ఒక బిందెలో పరిశుభ్రమయిన నీరు.

14. **పీఠ వస్త్రము:** పూజాపీఠము మీద పరచుటకు, ఒక అర కిలో మంచి బియ్యము, ఒక అంచుగల సాదా తెల్లని లేదా పసుపు, లేదా ఎర్రని నూలు వస్త్రము.

15. **లక్ష్మీ ప్రతిమ:** అమ్మవారి ప్రతిమ లేదా రూపు.

16. **పసుపు గణపతి:** పసుపుతో గణపతిని చేసి ఒక ఇత్తడి లేదా రాగి లేదా వెండి పళ్ళెములో కొద్దిగా బియ్యము పరచి దాని మీద తములపాకు వేసి, దాని మీద ఉంచవలెను.

17. **ఆచమన పాత్రాదులు:** ఆచమనాదులు చేయుటకు ఒక ఇత్తడి పాత్ర లో మంచి నీరు, ఉద్ధరణి. చేతిలో నీరు విడుచుటకు ఒక పళ్ళెము.

18. **మధుపర్కము:** ఆవు పాలు, పెరుగులో తేనె లేదా బెల్లము, ఆవుపాల నెయ్యి కలిపినది.

19. **పంచామృతములు**: ఆవు పాలు, ఆవుపాల పెరుగు, ఆవుపాల నెయ్యి, చక్కెర లేదా తేనె, కొబ్బరి నీరు లేదా పరిశుభ్రమైన నీరు. (కలుపరాదు. విడివిడిగానే)

20. **పరిమళ ద్రవ్యములు**: కస్తూరి, కుఙ్కుమ పువ్వు, అగరు, గోరోజనము. వంటి పరిమళ ద్రవ్యములు. లేకుంటే పన్నీరు లేదా సెంటు లేదా గంధము, పచ్చకర్పూరములను కలిపిన కలశ జలము.

❁❁❁

ముందుగా ఇంటి సింహద్వారమును, పూజా గృహమును మామిడి ఆకుల మండలతో అలంకరించుకొనవలయును.

పూజా స్థలములో తూర్పున పూజా పీఠమును పెట్టి దానికి పసుపుపూసి, వరిపిండి ముగ్గులతో, కుంకుమతో అలంకరించి, దానిపై బియ్యము పరచి, దానిపై వస్త్రమును పరచి, దానిపై తములపాకును వేసి, దానిపై కొంచెము నీళ్ళు నింపిన పెద్ద కలశపాత్రను పీఠముమీద తూర్పున ఉంచవలయును. కలశమునకు ముందున పూజా పుష్పాదులకు తగినంత స్థలము ఉంచ వలెను. అమ్మవారి చిత్రమును పెట్టవలయునని అనుకుంటే కలశమునకు వెనుకన (తూర్పున) పెట్టవలయును.

అమ్మవారి ప్రతిమను అలంకరించుకొని సిద్ధపరచుకొనవలెను.

ఆచమనము

ఆచమ్య:

కేశవాయనమః| (ఉద్ధరణితో కలశములోని నీటిని కుడి అరచేతిలోకి తీసికొని అరచేతి క్రింది, మణి కట్టు పై భాగము ద్వారా చప్పుడు రాకుండా నోటి లోనికి పీల్చుకొని మ్రింగ వలెను.)

నారాయణాయ నమః| (పై వలెనే)

మాధవాయనమః| (పై వలెనే)

క్రింది నామములను భక్తితో చదువవలెను.

గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః , త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీ కేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సఙ్కర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేన్ద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః.

దీపారాధన

దీపారాధన కుందిలో ఆవు నేతిని నింపి ఒక బొడ్డు వత్తి, రెండు అడ్డవత్తులు వేసి, పీఠము మీద లేదా పీఠమునకు, వాయువ్య దిక్కున ఉంచి వెలిగించవలెను.

చేయి కడిగికొని, తుడుచుకొని, మూడువైపులా దీపపుకుందికి కుంకుమ పెట్టవలెను. తరువాత క్రింది శ్లోకమును చదువవలెను.

శ్లో॥ దీపలక్ష్మీ నమస్తుభ్యం సర్వమఙ్గళ రూపిణీ ।
ఆయురారోగ్యం ఐశ్వర్యం యావజ్జీవం ఆరోగ్యతాం ॥

శ్రీ వరలక్ష్మీ పర దేవతా స్వరూప దీప దేవ్యై నమః. గంధపుష్పాక్షతాది సర్వోపచార పూజాం సమర్పయామి. (దీపారాధనకు, గంధము, పుష్పములు, అక్షతలు ఉంచి నమస్కరించవలెను.)

గణపతి పూజ ప్రారంభము

అక్షతలను చేత పుచ్చుకొని క్రింది శ్లోకములను భక్తితో చదువవలెను.

శ్లో॥ యశ్శివోనామ రూపాభ్యాం యా దేవీ సర్వమఙ్గళా।
తయో స్సంస్మరణాత్పుంసాం సర్వతో జయమఙ్గళమ్ ॥

శ్లో। శుక్లామ్బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాన్తయే ॥

శ్లో॥ తదేవలగ్నం సుదినం తదేవ తారాబలం చన్ద్రబలం తదేవ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీ పతేఽఙ్ఘ్రియుగం స్మరామి॥

శ్లో॥ యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీవిజయోర్భూతిః ధ్రువా నీతి ర్మతిర్మమ ॥

శ్లో॥ స్మృతే సకల కళ్యాణ భాజనం యత్ర జాయతే ।
పురుషస్త మజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥

శ్లో॥ సర్వదా సర్వ కార్యేషు నాస్తి తేషాం అమఙ్గళమ్ ।
యేషాం హృదిస్థో భగవాన్ మఙ్గళాయతనం హరిః ॥

శ్లో॥ లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః ।
ఏషా మిన్దీవరశ్యామో హృదయస్థో జనార్దనః ॥

శ్లో॥ ఆపదామపహర్తారం దాతారం సర్వసమ్పదామ్ ।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ॥

శ్లో॥ సర్వమఙ్గళ మాఙ్గళ్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యమ్బకే దేవి నారాయణి నమోస్తుతే ॥

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః | ఉమామహేశ్వరాభ్యాం నమః | వాణీహిరణ్య గర్భాభ్యాం నమః | శచీపురన్దరాభ్యాం నమః | అరున్ధతీవసిష్ఠాభ్యాం నమః | శ్రీ సీతారామాభ్యాం నమః | సర్వేభ్యో మహాజనేభ్యో నమః |

అక్షతలను గణపతి చెంత ఉంచవలెను.

ఇదివరలో చెప్పబడిన విధముగా ఆచమనము చేయవలెను.

ఆచమ్య| కేశవాయనమః ...శ్రీ కృష్ణాయ నమః |

క్రింది శ్లోకమును చదువుతూ అక్షతలను వాసన చూచి ఎడమ భుజము మీదుగా వెనుకకు వేసికొనవలెను.

శ్లో॥ అపక్రామన్తు భూతాద్యాః సర్వేతే భూమి భారకాః ।
సర్వేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ప్రాణాయామమ్

(ఎడమనాసికతో గాలి పీల్చి, కుడి చేతి ఐదు వేళ్ళతో ముక్కు పుటలను మూసికొని, గాలిని నిలిపి, క్రింది శ్లోకమును చదివిన తరువాత పీల్చిన గాలిని కుడినాసిక ద్వారా విడువవలయును)

శ్లో॥ అఙ్గుళ్యగ్రైః నాసికాగ్రం సమ్పీడ్యం పాపనాశనమ్ ।
ప్రాణాయామ మిదం ప్రోక్తం ఋషిభిః పరికల్పితమ్ ॥

సఙ్కల్పమ్

మమ ఉపాత్త దురిత క్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే, శోభన ముహూర్తే, శ్రీ మహా విష్ణో రాజ్ఞయా ప్రవర్త మానస్య, అద్య బ్రహ్మణః, ద్వితీయ పరార్ధే, శ్వేతవరాహ కల్పే, వైవస్వత మన్వన్తరే, కలియుగే ప్రథమపాదే, జమ్బూద్వీపే, భారత వర్షే, భారత ఖణ్డే, మేరోః దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య వాయవ్యదిగ్భాగే (హైదరాబాదు ప్రాంతం)(ఆంధ్ర : ఈశాన్య ప్రదేశే) శోభనగృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ, ప్రభవాది షష్ఠి సంవత్సరాణాం మధ్యే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాన్ద్రమానేన ...... సంవత్సరే, (ఉదా: శోభకృత్ నామ సంవత్సరే), దక్షిణాయనే, వర్ష ఋతౌ, శ్రావణమాసే, శుక్లపక్షే .....తిథౌ (సప్తమ్యాం/అష్టమ్యాం/నవమ్యాం/దశమ్యాం/ఏకాదశ్యాం/ద్వాదశ్యాం/త్రయోదశ్యాం/చతుర్దశ్యాం/పౌర్ణమాస్యాం - ఏ తిథి ఐతే ఆ పేరు), భృగువాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, శ్రీమతీ (....గోత్రము పేరు) గోత్రవతీ (..పేరు) నామ్నీ, శ్రీమత్యాః (..గోత్రము పేరు) గోత్ర వత్యాః (..పేరు) నామ్న్యాః, భర్తాసహా, అస్మాకం సహకుటుమ్బానాం క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, ఇహలోక బహుప్రకారేణ సుఖపూర్వకం, సాగ్ర శతవర్షపర్యన్తం సుఖేన జీవనసిద్ధ్యర్థం, ఇతోపి మహదై శ్వర్యాభి వృద్ధ్యర్థం, శత్రుక్షయార్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం, సమస్త మఙ్గళా వాప్త్యర్థంచ, "శ్రీ వరలక్ష్మీదేవతా" ముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం, కల్పోక్తవిధానేన శ్రీ వరలక్ష్మీవ్రతఙ్కరిష్యే । (ఉద్ధరణితో నీళ్ళు కుడిచేతి వ్రేళ్ళకణుపుల మీదుగా ఒక పళ్ళెంలోకి విడువవలయును.)

ఆదౌ నిర్విఘ్నేన వ్రత పరిసమాప్త్యర్థం, శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే।

(ఉద్ధరణితో నీళ్ళు కుడిచేతి వ్రేళ్ళకణుపుల మీదుగా ఒక పళ్ళెంలోకి విడువ వలయును.)

తదఙ్గ కలశారాధనం కరిష్యే । (ఉద్ధరణితో నీళ్ళు కుడిచేతి వ్రేళ్ళకణుపుల మీదుగా ఒక పళ్ళెంలోకి విడువవలయును.)

కలశం గన్ధపుష్పాక్షతైః అభ్యర్చ్య।

(ఒక చిన్న రాగి లేదా ఇత్తడి లేదా కంచు లేదా వెండి లేదా బంగారు పాత్రలోకి నీటిని నింపి పీఠమునకు ముందు నేలమీద ఒక తములపాకు వేసి, దాని పైన ఉంచవలయును. పాత్రకు మూడు వైపుల గంధము పెట్టి దానిమీద కుంకుమ, అక్షతలను అలంకరించవలయును. పాత్రలోని జలములో అక్షతలను సువాసన గల పుష్పములను, ఒక తములపాకును వేయవలయును. కలశపాత్ర పైన కుడి అరచేతిని బోర్లించి ఉంగరపు వేలిని నీటిలో ముంచి ఈ క్రింది శ్లోకమును చదువవలయును)

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుఃకణ్ఠే రుద్రస్సమాశ్రితః ।
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాస్మృతాః ।
కుక్షౌతు సాగరాః సర్వేసప్తద్వీపా వసున్ధరా ।
ఋుగ్వేదోఽథ యజుర్వేదః సామవేదో హ్యథర్వణః ।
అఙ్గైశ్చ సహితాః సర్వే కలశామ్బు సమాశ్రితాః ।
గఙ్గేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి ।
నర్మదే సిన్ధు కావేర్యా జలేస్మిన్ సన్నిధిం కురు ।
ఆయాన్తు శ్రీ మహాగణాధిపతి పూజార్థం మమ దురితక్షయ కారకాః ॥

(తములపాకుతో కలశ పాత్రలోని నీటిని ఈ క్రింది వాచకములను చదువుతూ పూజా ద్రవ్యముల మీద, పసుపు గణపతి మీద, తన శిరము మీద చల్లుకొనవలెను.)

కలశోదకేన పూజాద్రవ్యాణి సమ్ప్రోక్ష్య। (పూజా ద్రవ్యముల మీద)

దేవం సమ్ప్రోక్ష్య। (పసుపు గణపతి మీద)

ఆత్మానఞ్చ సమ్ప్రోక్ష్య। (తన శిరము మీద)

గణపతి ఆవాహనం కరిష్యే

(పళ్ళెంలోని పసుపు గణపతికి పూజ చేయవలయును.)

శ్లో॥ ఉత్తమం గణనాథస్య పూజా సమ్పత్కరీ శుభా ।
భక్తాభీష్ట ప్రదా తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్ ।

శ్రీమహా గణాధిపతిం ఆవాహయామి స్థాపయామి పూజయామి |

(అక్షతలు పుష్పం పసుపు గణపతి పైన ఉంచవలెను.)

గణపతి ప్రాణప్రతిష్ఠ

(ఒక తములపాకును కలశములోని నీటిలో ముంచి తీసి, గణపతి పైన ఆచ్ఛాదనగా పట్టుకొని క్రింది శ్లోకమును చదువవలెను.)

శ్లో॥ శిరః శ్రోత్రం తథా నాసామోష్ఠం జిహ్వాం తథైవచ ।
కణ్ఠం కుక్షిఇ్చ హృదయం కటి బాహూ తథాఙ్గులీన్ ।
ఊరూ జానూచ పాదాన్తం తత్తన్యాసం వినిర్దిశేత్ ॥

(తములపాకును కలశములో ఉంచవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః I

స్థిరోభవ। (అక్షతలు, పుష్పములను పసుపు గణపతి మీద ఉంచవలెను.)
వరదోభవ। (అక్షతలు, పుష్పములను పసుపు గణపతి మీద ఉంచవలెను)
సుముఖోభవ। (పై వలెనే)
సుప్రసన్నోభవ। (పై వలెనే)
స్థిరాసనం కురు। (పై వలెనే)

క్రింది శ్లోకములను భక్తితో పఠిస్తూ సూచింపబడిన క్రియ ప్రకారము చేయవలెను.

ధ్యానం

శ్లో॥ విఘ్నేశ విధి మార్తాణ్డ చన్ద్రేన్ద్రోపేన్ద్ర వన్దిత ।
నమో గణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రాహ్మణస్పతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | ధ్యాయామి |

(నమస్కరించి పుష్పాక్షతలను గణపతి పైన ఉంచవలెను.)

శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వన్ద్య సురరాజార్చితేశ్వర ।
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | ఆవాహయామి |

(నమస్కరించి పుష్పాక్షతలను గణపతి పైన ఉంచవలెను.)

శ్లో॥ మౌక్తికైః పుష్య రాగైశ్చ నానారత్నైర్విరాజితమ్ ।
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | నవరత్నఖచిత సింహాసనం సమర్పయామి | (నమస్కరించి పుష్పాక్షతలను గణపతి చెంత ఉంచవలెను.)

శ్లో॥ గౌరీపుత్ర నమస్తేస్తు శఙ్కరప్రియనన్దన ।
గృహాణార్ఘ్యం మయాదత్తం గన్ధ పుష్పాక్ష తైర్యుతమ్ ॥

శ్రీ మహా గణాధిపతయే నమః | హస్తయోః అర్ఘ్యం సమర్పయామి | (కలశములోని నీటిని ఉద్ధరణితో గణపతికి చూపించి, ఒక పళ్ళెములో విడువవలెను.)

శ్లో॥ గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక ।
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణద్విరదానన ॥

శ్రీ మహాగణాధిపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి | (కలశములోని నీటిని ఉద్ధరణితో గణపతికి చూపించి పళ్ళెములో విడువవలెను.)

శ్లో॥ అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత
గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయా ప్రభో ॥

శ్రీ మహాగణాధిపతయే నమః ఆచమనం సమర్పయామి | (పై వలెనే)

శ్లో॥ దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితమ్ ।
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః మధుపర్కం సమర్పయామి I (మధుపర్కమును ఒక ఉద్దరిణతో గణపతికి చూపించి పళ్ళెములో విడువవలెను)

శ్లో॥ స్నానం పఞ్చామృతైర్దేవ గృహాణ గణనాయక ।
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణపూజిత ॥

శ్రీ మహాగణాధిపతయే నమః పంచామృతస్నానం సమర్పయామి |
(తములపాకును కాని, లేత మామిడిఆకును కాని పంచామృతములలో ఒక్కొక్కదానిలో ముంచి తీసి గణపతిపై ఒక్కొక్క మారు [మొత్తం ఐదుమారులు] చిలుకరించవలెను.)

శ్లో॥ గఙ్గాది సర్వతీర్థేభ్యః ఆహృతై రమలైర్జలైః ।
స్నానం కురుష్వ భగవన్ ఉమాపుత్ర నమోస్తుతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి |
(తములపాకును కాని, లేత మామిడి ఆకును కాని కలశజలములో ముంచి తీసి గణపతిపై ఐదుమారులు చిలుకరించవలెను.)

స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి |
(ఉద్ధరణితో కలశజలమును తీసి గణపతికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను.)

శ్లో॥ రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యఞ్చ మఙ్గళమ్ ।
శుభప్రదం గృహాణత్వం లమ్బోదర హరాత్మజ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి |

(రెండు పత్తిముక్కలకు గంధము, కుంకుమ అంటించి గణపతికి అలంకరించవలెను. లేదా రెండు ఎఱ్ఱని పుష్పములను "వస్త్రార్థం రక్త పుష్పయుగ్మం సమర్పయామి" అని సమర్పించవలెను.)

వస్త్రయుగ్మ ధారణానంతరం ఆచమనీయం సమర్పయామి.(ఉద్ధరణితో కలశజలమును తీసి గణపతికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను)

శ్లో॥ రాజితం బ్రహ్మసూత్రఞ్చ కాఞ్చనం చోత్తరీయకమ్ ।
గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానా మిష్టదాయక ॥

శ్రీ మహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి |
(పత్తితో చేసిన యజ్ఞోపవీతమును అలంకరించవలెను.)

యజ్ఞోపవీత ధారణానంతరం ఆచమనీయం సమర్పయామి | (ఉద్ధరణితో కలశజలమును తీసి గణపతికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను)

శ్లో॥ చన్దనాగరు కర్పూర కస్తూరీ కుఙ్కుమాన్వితమ్ ।
విలేపనం సురశ్రేష్ఠ, ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీ చందనం (గంధం) సమర్పయామి. (కలశజలముతో నూరిన శ్రీ చందన లేపనమును సమర్పించవలెను)

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తణ్డులాన్ శుభాన్ ।
గృహాణ పరమానన్ద ఈశపుత్ర నమోస్తుతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః| గన్ధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి| (అక్షతలను గణపతి పైన ఉంచవలెను.)

శ్లో॥ సుగన్ధీనిచ పుష్పాణి జాతీ కున్దముఖానిచ ।
ఏకవింశతి పత్రాణి సఙ్గృహాణ నమోస్తుతే ॥

శ్రీ మహా గణాధిపతయే నమః పుష్పాణి సమర్పయామి| (క్రింది నామములను చదువుతూ ఒక్కొక్క నామమునకు రెండు పుష్పముల చొప్పున గణపతికి సమర్పించ వలెను. 21 రకాల పత్రి లేదా రెండు రెండు గరికపోచలతో కూడా పూజించవచ్చును. పుష్పముల కొరత ఐనయెడల అక్షతలను సమర్పించవలెను.)

1. సుముఖాయ నమః 2. ఏక దన్తాయ నమః 3. కపిలాయ నమః
4. గజకర్ణకాయ నమః 5. లమ్బోదరాయ నమః 6. వికటాయ నమః
7. విఘ్నరాజాయ నమః 8. గణాధిపాయ నమః 9. ధూమకేతవే నమః
10. గణాధ్యక్షాయ నమః 11. ఫాలచన్ద్రాయ నమః 12. గజాననాయ నమః
13. వక్రతుణ్డాయ నమః 14. శూర్పకర్ణాయ నమః 15. హేరమ్బాయ నమః
16. స్కన్దపూర్వజాయనమః 17. సర్వసిద్ధిప్రదాయకాయ నమః
18. కుమారగురవే నమః

శ్రీ మహాగణాధిపతయే నమః | షోడశనామ పూజాం సమర్పయామి |

శ్లో॥ వనస్పత్యుద్భవైః దివ్యైః నానాగన్ధైః సుసంయుతమ్ ।
ఆఘ్రేయం గౌరీ నన్దనం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | ధూపమాఘ్రాపయామి | (సాంబ్రాణి పొగను లేదా అగరువత్తుల పొగను గణపతి మీదకు చేతితో వీయవలెను.)

శ్లో॥ సాజ్యం మేకార్తి సంయుక్తం వహ్నినాయోజితం ప్రియమ్ ।
గృహాణ మఙ్గళం దీపం త్రైలోక్య తిమిరాపహ ॥

శ్లో॥ భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే ।
త్రాహిమాం నరకాద్ఘోరాః దివ్యజ్యోతిర్నమోస్తుతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | దీపం దర్శయామి. (ఒక ప్రమిదలో ఓకే వత్తి వేసి, ఆవునేతిని పోసి, వెలిగించిన దీపమును గణపతికి చూపించవలెను. లేదా కర్పూర దీపమును చూపించవచ్చును. శ్లో॥ "కర్పూరవాసితంయుక్తం కాంస్య పాత్రస్థితం శుభం | గృహాణ మఙ్గళం దీపం త్రైలోక్య తిమిరాపహా ||")

ధూపాఘ్రాణ, దీపదర్శనానంతరం ఆచమనం సమర్పయామి |
(ఉద్ధరణితో కలశజలమును తీసి గణపతికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను).

నైవేద్యం (బెల్లమును గాని అరటిపండును గాని గణపతికి ముందు పళ్ళెములో లేదా తములపాకు మీద ఉంచవలెను)

ప్రోక్ష్య । (కలశములోని ఉదకం తములపాకుతో ప్రసాదము మీద చల్లి), పరిషిచ్య। (ప్రసాదము చట్టూ కలశములోని నీటిని తములపాకుతో త్రిప్పుతూ చల్లి)

శ్లో॥ నమోనమః పుణ్డరీకాక్ష గోవిన్ద వాసుదేవ జనార్దన ।
మయార్పితం ఇదం ద్రవ్యం పవిత్రం కురు సర్వదా ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | గుడోపహారం నివేదయామి. (బెల్లము అయితే గుడోపహారం, అరటి పండు అయితే కదళీ (రంభా) ఫలం అనాలి)

(క్రింది ఒక్కొక్క వాచకమును చదువుతూ తములపాకుతో గణపతికి ప్రసాదమును ఒక్కొక్క మారు చూపవలెను [మొత్తం ఐదు మారులు].)

ప్రాణాత్మనేనమః, అపానాత్మనేనమః, వ్యానాత్మనేనమః, ఉదానాత్మనేనమః, సమానాత్మనేనమః

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. (ఉద్ధరణితో కలశజలమును తీసి గణపతికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను.)

హస్తౌ ప్రక్షాళయామి। (పై వలెనే)

పాదౌ ప్రక్షాళయామి। (పై వలెనే)

శుద్ధాచమనీయం సమర్పయామి। (పై వలెనే)

శ్లో॥ పూగీ ఫలై స్సకర్పూరైః నాగవల్లీ దళైర్యుతమ్ ।
ముక్తాచూర్ణ సమాయుక్తం తామ్బూలం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | తామ్బూలం సమర్పయామి |

తామ్బూల చర్వణానంతరం ఆచమనీయం సమర్పయామి. (ఉద్ధరణితో కలశజలమును తీసి గణపతికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను)

శ్లో॥ ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలై స్తథా ।
నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | కర్పూర ఆనందనీరాజనం దర్శయామి |

అనంతరం శుద్ధాచమనీయం సమర్పయామి | (ఉద్ధరణితో కలశజలమును తీసి గణపతికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను.)

(కొన్ని పుష్పములను కుడి అరచేతిలోకి తీసికొని, దోసిలి ఘటించి, లేచి నిలబడి, క్రింది మంత్రపుష్ప సమర్పణ శ్లోకములను చదివి, పిమ్మట గణపతికి సమర్పించవలెను)

శ్లో॥ సుముఖశ్చైక దన్తశ్చ కపిలో గజకర్ణకః ।
లమ్బోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ।
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచన్ద్రో గజాననః ।
వక్రతుణ్ణ శ్శూర్పకర్ణో హేరమ్బః స్కన్దపూర్వజః ।
షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి ।
విద్యారమ్భే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా ।
సఙ్గ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥

శ్లో॥ వక్రతుణ్డ మహాకాయ కోటిసూర్య సమప్రభ ।
నిర్విఘ్నం కురుమేదేవ సర్వ కార్యేషు సర్వదా ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | దివ్య సువర్ణ మన్త్ర పుష్పం సమర్పయామి |
(దోసిలిలోని పూలను గణపతి పైన ఉంచవలెను.)

(ఈ క్రింది శ్లోకములను చదువుతూ తన చుట్టూ తాను మూడు మార్లు ప్రదక్షిణముగా తిరుగవలయును).

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాన్తర కృతానిచ ।
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసమ్భవః ।
త్రాహిమాం కృపయాదేవ శరణాగత వత్సల ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప ॥

శ్రీ మహాగణాధిపతయే నమః | ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

శ్లో॥ యస్య స్మృత్యాచ నామోక్త్యా తపఃపూజా క్రియాదిషు ।
న్యూనం సమ్పూర్ణతాం యాతి సద్యోవన్దే గణాధిపమ్ ॥

మన్త్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప ।
యత్పూజితం మాయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీ మహాగణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు I సర్వం శ్రీ మహాగణాధిప దివ్య చరణార్పణమస్తు I (అక్షతలు, ఉదకము పళ్ళెములో విడచిపెట్టవలెను.)

ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్త్వితి భవన్తో బ్రువన్తు I ఉత్తరే శుభ కర్మణ్యవిఘ్నమస్తు I శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి I (పూజ చేసిన అక్షతలు శిరసున వేసుకొనవలెను. పుష్పమును తలలో పెట్టుకొనవలెను.)

ఉద్వాసన:

శ్లో॥ యాన్తు దేవగణాః సర్వే పూజామాదాయ మత్కృతామ్ ।
ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం పునరాగమనాయచ ॥

శ్రీ మహాగణాధిపతిం యథాస్థానం ప్రవేశయామి.

(పసుపు గణపతిని కుడిచేతి వేళ్ళతో జరిపి, ఆ మొత్తం పళ్ళెమును పీఠంమీద, స్థలం చాలకుంటే బయట, ఈశాన్యభాగంలో ఉంచవలెను.)

గణపతి పూజ సమాప్తమ్

ప్రతిమా శోధనమ్

ఆచమ్య | కేశవాయనమః... శ్రీకృష్ణాయనమః | అపక్రామంతు భూతాద్యాః ...| కల్పోక్త ప్రకారేణ శ్రీ వరలక్ష్మీ ముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ ప్రీత్యర్థం వర్షే వర్ష ప్రయుక్త శ్రీ వరలక్ష్మీ వ్రతం కరిష్యే |

(అపక్రామంతు భూతాద్యాః ... ప్రారంభములో చెప్పిన సంకల్పమునే చెప్పుకొనవలెను.)

తదంగ ప్రతిమా శోధనం కరిష్యే ।

(రాగి లేదా వెండి, లేదా బంగారు లక్ష్మీ ప్రతిమ కాని లేదా బంగారురూపు లేదా వెండి బిళ్ళ, అదీ లేకుంటే ఒక రూపాయిబిళ్ళ కడిగి తములపాకులో పెట్టి ఒక పళ్ళెములో పెట్టవలెను. ఆ ప్రతిమకు పంచామృతములతో అభిషేకం చేయవలెను. లేదా పైన చిలుకరించవలెను.)

శ్లో ॥ దధిసర్పిమధు క్షీరైః శర్కరేణ ఫలైస్సహ ।
ప్రక్షాళనం ప్రకుర్వీత ప్రతిమాం శోధయే త్తతః ॥

ఆవుపాలు: **దుగ్ధం కామదుఘోత్పన్నం దేవానాం ప్రీతిదాయకమ్ ।**
తదర్పయామి హే దేవ సర్వపాపాపనుత్తయే ॥

(తములపాకుతో ఆవుపాలను ప్రతిమమీద చిలుకరించవలెను)

ఆవు పెరుగు: **చన్ద్ర ఖణ్డసమం దివ్యమానీతం దధి సాగరాత్ ।**
పాపాపనోదనార్థాయ దధే త్వాం ప్రక్షిపామ్యాహమ్ ॥

(తములపాకుతో ఆవుపెరుగును ప్రతిమమీద చిలుకరించవలెను)

ఆవునేయి: **కృత పితృ మనుష్యాణాం దేవానాం ప్రీతిదాయకమ్ ।**
కామధేనోస్సముద్భూతం ప్రతప్త నవనీతజమ్ ॥

(తములపాకుతో ఆవునేతిని ప్రతిమమీద చిలుకరించవలెను)

తేనె: **మధుభ్రమర సఙ్ఘుష్టం నానాపుష్ప రసోద్భవమ్ ।**
ఆరోగ్యైశ్వర్య పుష్టీనాం ప్రదాత్రీం సర్వపాపహామ్ ॥

(తములపాకుతో తేనెను ప్రతిమమీద చిలుకరించవలెను)

శర్కర: **ఇక్షోర్వికారాః సిత శర్కరాశ్చ । సమస్త దేవర్షిగణ ప్రియాశ్చ ।**
పఞ్చామృతే షేకతయా ప్రసిద్ధాః । తాశ్శర్కరానో విదధాతుసౌఖ్యం ॥

(తములపాకుతో చక్కెరను ప్రతిమమీద చిలుకరించవలెను)

కొబ్బరినీళ్ళు: **నారికేళ సముద్భూతం నిర్మలం మధురోదకం ।**
షేచయామి తవప్రీత్యై లక్ష్మీదేవి నమోస్తుతే ॥

(తములపాకుతో కొబ్బరి నీటిని ప్రతిమమీద చిలుకరించవలెను)

వరలక్ష్మీ స్వరూప ప్రతిమాయాం పంచామృత స్నానం సమర్పయామి ।

శుద్ధోదక స్నానం: **నదీనాం చైవ సర్వాసాం ఆనీతం నిర్మలోదకం ।**
స్నానం స్వీకురు దేవేశీ మయాదత్తం సురేశ్వరీ ॥

శుద్ధోదక స్నానం సమర్పయామి ।
(తములపాకుతో కలశము లోని నీటిని ప్రతిమమీద చిలుకరించవలెను)

(ప్రతిమను కడిగి, తుడిచి, పసుపురాచి గంధము, కుంకుమ పెట్టి, తములపాకులో ఉంచవలెను.)

తదంగ పీఠపూజాం కరిష్యే ।

పీఠపూజ:

శ్లో॥ సముద్ర మధనోత్పన్నే సర్వ శక్తి సమన్వితే ।
విష్ణు దేవప్రియ సతి భూమిదేవ్యై నమో నమః ॥

(పీఠం ముందు భూమిని చేతితో తాకవలెను.)

శ్లో॥ కార్పాసతంతుభిర్యుక్తం తంతునాయేన నిర్మితమ్ ।
అఖణ్డ వస్త్రదం శ్వేతం సర్వకర్మ సుపావనమ్ ॥

(పీఠం మీద వస్త్రము పరుచవలెను)

శ్లో॥ సర్వదేవమయం ధాన్యం సర్వోత్పత్తికరం మహత్ ।
ప్రాణినాం జీవనాధారం స్థాపయామిష్ట సిద్ధయే ॥

(వస్త్రము మీద బియ్యము పోసి పలుచగా సర్దవలెను.

క్రింది వాచకములతో నమః అనినప్పుడల్లా పీఠము మీద ఆయా దిక్కులలో అక్షతలతో పూజ చేయవలెను.)

తూర్పు: ప్రాగ్ద్వారే ద్వారశ్రియై నమః | ధాత్రే నమః | విధాత్రే నమః |

దక్షిణం: దక్షిణ ద్వారే ద్వారశ్రియైనమః | చణ్డాయనమః | ప్రచణ్డాయనమః |

పశ్చిమము: పశ్చిమద్వారే ద్వారశ్రియైనమః | జయాయనమః | విజయాయనమః |

ఉత్తరము: ఉత్తరద్వారే ద్వారశ్రియైనమః | బలాయనమః | ప్రబలాయనమః |

పీఠమధ్యము: పీఠమధ్యే చిచ్ఛక్త్యై నమః | మహాశక్త్యై నమః | సత్త్వాయ నమః | రజసేనమః | తమసే నమః | పత్రేభ్యో నమః | పుష్పేభ్యో నమః | దళేభ్యో నమః | కేసరేభ్యో నమః | తన్మధ్యే కర్ణికాయై నమః | తన్మధ్యే దశ కళాత్మనే వహ్నిమణ్డలాయ నమః | వహ్నిమణ్డలాధిపతయే బ్రహ్మణే నమః | తన్మధ్యే ద్వాదశ కళాత్మనే సూర్య మణ్డలాయనమః | సూర్యమణ్డలాధిపతయే విష్ణవే నమః | తన్మధ్యే షోడశ కళాత్మనే రుద్రాయ నమః | షోడశ కళాత్మనే చంద్రమణ్డలాధిపతయే సర్వేశ్వరాయ నమః | తన్మధ్యే సౌవర్ణ మణ్టపాయనమః | తన్మధ్యే సహస్రదళ పద్మాయనమః | తన్మధ్యే కల్పవృక్షాయ నమః | తన్మూలే నవరత్న ఖచిత సింహాసనాయ నమః | ఇతి పీఠ పూజాం కుర్యాత్ |

విహిత మణ్టపారాధానం కరిష్యే।

ఆదౌ గణపతి మావాహ్య।

శ్లో॥ ఉత్తమం గణనాథస్య పూజా సంపత్కరీ శుభా ।
భక్తాభీష్టప్రదా తస్మాత్ ధ్యాయేత్తం విఘ్న నాయకమ్ ॥

సాఙ్గం సాయుధం సవాహనం పత్నీ పుత్ర పరివార సమేతం మంటపస్య ఈశాన్య దిగ్భాగే గణాధిపతి మావాహయామి స్థాపయామి పూజయామి |

(ఐదు తములపాకులు, ఒక వక్క, ఒక అరటిపండు, ఒక పుష్పము, ఒక నాణెము లతో తాంబూలమును పీఠము మీద ఈశాన్య దిక్కున, తములపాకు కొసలు తూర్పు వైపుకు ఉండేటట్లుగా ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

తదఙ్గ ఆదిత్యాది నవగ్రహారాధనం కరిష్యే ।

(మంటపము మీద కలశానికి ముందువైపు ప్రదేశములో దక్షిణమున ప్రారంభించి ఉత్తర సమాప్తిగా నవగ్రహములను ఆవాహన చేయవలెను)

సూర్యగ్రహం – శ్లో॥ సూర్యారిష్టేతు సమ్ప్రాప్తే సూర్యపూజాఞ్చ కారయేత్ ।
సూర్యధ్యానం ప్రవక్ష్యామి ఆత్మపీడోపశాన్తయే ॥

ధ్యానం – శ్లో॥ జపాకుసుమ సఙ్కాశం కాశ్యపేయం మహాద్యుతిమ్ ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్ ॥

అధిదేవత – శ్లో॥ జటిలం హేమ మాలాఢ్యం శక్తి స్వస్తిక ధారిణమ్ ।
వరదాభయ హస్తఞ్చ ధ్యాయేత్ వహ్ని జపారుణమ్ ॥

ప్రత్యధిదేవత – శ్లో॥ జ్వాలామాలా పరివృతం వహ్నిమణ్డల మధ్యగమ్ ।
ధ్యాయేత్ కళాదశయుతం శక్తి స్వస్తిక ధారిణమ్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత సూర్యగ్రహమావాహయామి స్థాపయామి పూజయామి |

(ఐదు తములపాకులు, ఒక వక్క, ఒక అరటిపండు, ఒక పుష్పము, ఒక నాణెము లతో తాంబూలమును పీఠము మీద కలశస్థానమునకు ముందువైపు, దక్షిణ దిక్కున, తములపాకు కొసలు తూర్పు వైపుకు ఉండేటట్లుగా ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

చంద్రగ్రహం– **శ్లో॥ చన్ద్రారిష్టేతు సమ్ప్రాప్తే చన్ద్రపూజాఞ్చ కారయేత్ ।**
చన్ద్రధ్యానం ప్రవక్ష్యామి మనః పీడోపశాన్తయే॥

ధ్యానం–　　శ్లో॥ **దధి శంఖ తుషారాభం క్షీరోదార్ణవ సమ్భవమ్ ।**
నమామి శశినం సోమం శంభుః మకుటభూషణమ్॥

అధిదేవత–　　శ్లో॥ **ధవళం మకరారూఢం పాశపాణిం ప్రచేతసమ్ ।**
శాన్తాయుధం సుశాన్తంచ చిన్తయేత్ ధ్యానగోచరమ్॥

ప్రత్యధిదేవత– శ్లో॥ **గౌరీం సువర్ణ వర్ణాభాం స్వర్ణపద్మ సువాసినీమ్ ।**
పాశాఙ్కుశధరాం భూతిధరాం ధ్యాయామి వల్లభామ్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత చన్ద్రగ్రహమావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే ఐదు తమలపాకులు, ఒక వక్క, ఒక అరటిపండు, ఒక పుష్పము, ఒక నాణెము లతో తాంబూలమును పీఠము మీద సూర్య తాంబూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించ వలెను)

అంగారక గ్రహం– శ్లో॥ **కుజారిష్టేతు సమ్ప్రాప్తే కుజపూజాఞ్చ కారయేత్ ।**
కుజధ్యానం ప్రవక్ష్యామి రోగ పీడోపశాన్తయే ॥

ధ్యానం–　　శ్లో॥ **ధరణీగర్భసమ్భూతం విద్యుత్కాన్తి సమప్రభమ్ ।**
కుమారం శక్తి హస్తఞ్చ మఙ్గళం ప్రణమామ్యహమ్ ॥

అధిదేవత–　　శ్లో॥ **చిత్రవర్ణాం ధరాం సౌమ్యాం సర్వసస్యాలయాం శుభామ్ ।**
చిన్తయేద్భక్తిమాన్ రక్త బలయుక్త కరామ్బుజామ్ ॥

ప్రత్యధిదేవత– శ్లో॥ **శుద్ధస్ఫటిక సఙ్కాశం సహస్రాదిత్యవర్చసమ్ ।**
నీలజీమూత సఙ్కాశం నీలాఞ్జన సమప్రభమ్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత అఙ్గారక గ్రహమావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే తాంబూలమును పీఠము మీద చంద్ర తాంబూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

బుధగ్రహం– శ్లో॥ బుధారిష్టేతు సమ్ప్రాప్తే బుధపూజాఞ్చకారయేత్ ।
బుధధ్యానం ప్రవక్ష్యామి బుద్ధి పీడోప శాన్తయే ॥

ధ్యానం– శ్లో॥ ప్రియఙ్గుకలికా శ్యామం రూపేణా ప్రతిమం బుధమ్ ।
సౌమ్యం సత్త్వగుణోపేతం తం బుధం ప్రణమామ్యహమ్ ॥

అధిదేవత– శ్లో॥ మహావిష్ణుం శంఖ పద్మం సుదర్శన గదాధరమ్ ।
ధ్యాయేహం నీలగౌరాఙ్గం పద్మస్థ కమలాపతిమ్ ॥

ప్రత్యధిదేవత– శ్లో॥ పీతపద్మాసనాసీనం చతుర్బాహుం కిరీటినమ్।
చిన్తయే శఙ్ఖ చక్రాభ్యాం గదా ధారిణమచ్యుతమ్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత బుధ గ్రహమావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే తాంబూలమును పీఠము మీద అంగారక తాంబూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

బృహస్పతి– శ్లో॥ గుర్వరిష్టేతు సమ్ప్రాప్తే గురుపూజాఞ్చ కారయేత్ ।
గురుధ్యానం ప్రవక్ష్యామి పుత్రపీడోప శాన్తయే ॥

ధ్యానం– శ్లో॥ దేవానాఞ్చఋషీణాఞ్చగురుం కాఞ్చనసన్నిభమ్ ।
బుద్ధిమన్తం త్రిలోకేశం తం నమామి బృహస్పతిమ్ ॥

అధిదేవత– శ్లో॥ బ్రహ్మాణం రక్తగౌరాఙ్గం చతుర్వక్త్రం జగత్ప్రభుమ్ ।
అక్షస్రక్కుణ్డికాభీతి వరపాణిం విచిన్తయేత్ ॥

ప్రత్యధిదేవత– శ్లో॥ ఇన్ద్ర మైరావతారూఢం వజ్రహస్తం శచీపతిమ్ ।
పూర్వదిక్పాలకం దేవం సర్వదేవ నమస్కృతమ్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత బృహస్పతి గ్రహమావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే తాంబూలమును పీఠము మీద బుధ తాంబూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

శుక్రుడు– శ్లో॥ శుక్రారిష్టేతు సమ్ప్రాప్తే శుక్రపూజాఞ్చ కారయేత్ ।
శుక్రధ్యానం ప్రవక్ష్యామి పత్నీపీడోప శాన్తయే ॥

ధ్యానం– శ్లో॥ హిమకున్ద మృణాళాభం దైత్యానాం పరమం గురుమ్ ।
సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహమ్ ॥

అధిదేవత– శ్లో॥ సింహాసనస్థాం ద్విభుజాం స్వర్ణాభాఞ్చ సు సున్దరీమ్ ।
శిలాసనాం శచీం ధ్యాయేత్ రక్తామ్బుజకరామ్బుజామ్ ॥

ప్రత్యధిదేవత శ్లో॥ ఇన్ద్రసేతం చతుర్బాహుం సహస్ర నయ నోజ్వలమ్ ।
వజ్రాఙ్కుశాపి సంయుక్తపాణిం ధ్యాయేత్ సుసంయుతమ్॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత శుక్ర గ్రహమావాహయామి స్థాపయామి పూజయామి ।

(పై వలెనే తాంబూలమును పీఠము మీద బృహస్పతి తామ్బూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

శని– శ్లో॥ శన్యరిష్టేతు సమ్ప్రాప్తే శనిపూజాఞ్చకారయేత్ ।
శని ధ్యానం ప్రవక్ష్యామి ప్రాణి పీడోప శాన్తయే ॥

ధ్యానం– శ్లో॥ నీలాఞ్జన సమాభాసం రవిపుత్రం యమాగ్రజమ్ ।
ఛాయామార్తాణ్డ సమ్భూతం తం నమామి శనైశ్చరమ్ ॥

అధిదేవత– శ్లో॥ దణ్డపాణిం యమందేవం మహిషోత్తమవాహనమ్ ।
యమునాభ్రాతరం ప్రీత్యా యమమావాహయామ్యహమ్ ॥

ప్రత్యధిదేవత– శ్లో॥ విరిఞ్చి వాక్పతిం శ్వేతం పంకజాసన మచ్యుతమ్ ।
అక్షస్రక్కుణ్డికాభీతి వరపాణిం విచిన్తయేత్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత శనైశ్చర గ్రహమావాహయామి స్థాపయామి పూజయామి ।

(పై వలెనే తాంబూలమును పీఠము మీద శుక్ర తాంబూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

రాహువు– శ్లో॥ రాహ్వరిష్టేతు సమ్ప్రాప్తే రాహుపూజాఞ్చ కారయేత్ ।
రాహుధ్యానం ప్రవక్ష్యామి చక్షుఃపీడోప శాన్తయే ॥

ధ్యానం– శ్లో॥ అర్ధకాయం మహావీరం చన్ద్రాదిత్యవిమర్దనమ్ ।
సింహికా గర్భసమ్భూతం తం రాహుం ప్రణమామ్యహమ్॥

అధిదేవత– శ్లో॥ నీలోత్పలదళ శ్యామాం దీర్ఘ శృఙ్గోప శోభితామ్ ।
మూర్ధజం పాశదణ్డఞ్చ దధానాం సర్వమఙ్గళమ్ ॥

ప్రత్యధిదేవత– శ్లో॥ కిరీటినం ద్విబాహుఞ్చ ఖడ్గ చర్మ గదాధరమ్ ।
కరాళ వదనం భీమం దీర్ఘ పుచ్ఛం మహాబలమ్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత రాహు గ్రహమావాహయామి స్థాపయామి పూజయామి

(పై వలెనే తాంబూలమును పీఠము మీద శని తాంబూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

కేతువు– శ్లో॥ కేత్వరిష్టేతు సమ్ప్రాప్తే కేతుపూజాఞ్చ కారయేత్ ।
కేతుధ్యానం ప్రవక్ష్యామి జ్ఞాన పీడోపశాన్తయే॥

ధ్యానం– శ్లో॥ పలాశ పుష్ప సఙ్కాశం తారకా గ్రహమస్తకమ్ ।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహమ్॥

అధిదేవత– శ్లో॥ చిత్రగుప్తం మహా ప్రాజ్ఞం వేత్రధారిణ మవ్యయమ్ ।
రక్త వర్ణామ్బరధరం సర్వపాపహరం విభుమ్ ॥

ప్రత్యధిదేవత– శ్లో॥ బ్రహ్మాణం రక్తగౌరాఙ్గం చతుర్వక్త్రం జగత్ప్రభుమ్ ।
అక్షస్రక్కుణ్డికాభీతి వరపాణిం విచిన్తయేత్ ॥

అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత కేతుగణ మావాహయామి స్థాపయామి పూజయామి I

(పై వలెనే తాంబూలమును పీఠము మీద రాహు తామ్బూలమునకు ఎడమ వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

ఇన్ద్రాద్యష్ట దిక్పాలకావాహనం కరిష్యే।

తూర్పు, ఆగ్నేయం, దక్షిణం, నైఋతి, పశ్చిమం, వాయవ్యం, ఉత్తరం, ఈశాన్యం, ఊర్ధ్వపురుషం, పృథివీం, మొత్తం పది దిశల యందు పీఠము మీద ఆవాహనము చేయవలెను.

ఇంద్రః– **శ్లో॥ ఇన్ద్రోమరావతీ నాథః శచీ దేవ్యాస్తు నాయకః ।**
వజ్రాయుధశ్చ ప్రాచీశః తస్యచైరావతో గజః ॥

(తూర్పున) ఇంద్రం దిక్పాలకమావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే తాంబూలమును పీఠము మీద తూర్పు వైపున ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

అగ్నిః – **శ్లో॥ అగ్నిస్తేజోవతీవాసీ స్వాహాదేవ్యాః ప్రియఃపతిః ।**
మేషారూఢః శక్తిధరో దిశ్యాగ్నేయ్యాం ప్రతిష్ఠితః ॥

ఆగ్నేయభాగే అగ్నిం దిక్పాలకమావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే తాంబూలమును పీఠము మీద ఆగ్నేయ మూలన ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

యమః– **శ్లో॥ యమస్సంయమనీ నాథః శ్యామలాయా మనః పతిః ।**
దణ్డభృన్మహిషారూఢో దక్షిణస్యాం దిశిస్థితః ॥

దక్షిణభాగే యమ మావాహయామి స్థాపయామి పూజయామి I

(పై వలెనే తాంబూలమును పీఠము మీద దక్షణ దిశను ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

నిర్ఋతి– **శ్లో॥ కృష్ణాఙ్గనాపురం యస్య దీర్ఘభార్యా నరోహయః ।**
శస్త్రకున్తో నిర్ఋతిశ్చ నైరుత్యాం దిశి సంస్థితః ॥

నిర్ఋతి భాగే నిర్ఋతిం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే తాంబూలమును పీఠము మీద నైరుతి మూలన ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

పశ్చిమం– **శ్లో॥ పురీ శ్రద్ధావతీ యస్య ప్రియభార్యాచ కాళికా ।**
నక్రవాహః పాశధరో వరుణః పశ్చిమేశ్వరః ॥

పశ్చిమభాగే వరుణం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి (పై వలెనే తాంబూలమును పీఠము మీద పడమటి దిశను ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

వాయవ్యాం– **శ్లో॥ వాయు ర్గన్దవతీనాథః కిఞ్చితస్యాఙ్గనా ప్రియా ।**
సారఙ్గవాహో ధ్వజభృత్ వాయవ్యాం దిశివర్తతే ॥

వాయవ్యభాగే వాయుం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి । (పై వలెనే తాంబూలమును పీఠము మీద వాయవ్య మూలన ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

ఉత్తరే– **శ్లో॥ కుబేరశ్చాలకాయాన్తు చిత్రరేఖా ప్రియాఙ్గనా।**
హయోవాహః ఖడ్గధరః ఉదీచ్యాం దిశివర్తతే ॥

ఉత్తరభాగే కుబేరం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి । (పై వలెనే తాంబూలమును పీఠము మీద ఉత్తర దిశను ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

ఈశాన్యం– **శ్లో॥ యశోవతీశ ఈశానః పార్వతీ పరమేశ్వరౌ ।**
ఈశాన్యం దిశి సమ్భాతి వృషారూఢం త్రిశూలభృత్ ॥

ఈశాన్యభాగే ఈశానం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి । (పై వలెనే తాంబూలమును పీఠము మీద ఈశాన్య మూలన ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

ఊర్ధ్వభాగే– **శ్లో॥ ఊర్ధ్వ స్థితం మహాకాయం అన్తరిక్షే మరుత్పథే ।**
పూజయేత్ భక్తియుక్తశ్చ మనోగత విదాయినమ్ ॥

ఊర్ధ్వభాగే ఊర్ధ్వపురుష మావాహయామి స్థాపయామి పూజయామి । (పై వలెనే తాంబూలమును పీఠము మీద, ఈశాన్యానికి, పీఠము మధ్య బిందువుకి, మధ్యగా ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

పృథివీ– శ్లో॥ చిత్రవర్ణాం ధరాం సౌమ్యాం సర్వసస్యాలయాం శుభామ్ ।
చిన్తయేద్భక్తిమాన్ రక్తబలయుక్త కరామ్బుజామ్ ॥

అథోభాగే పృథివీ మావాహయామి స్థాపయామి పూజయామి |

(పై వలెనే తాంబూలమును పీఠము మీద వాయవ్యానికి పీఠము మధ్య బిందువుకి మధ్యలో ఉంచి, అక్షతలు వేసి నమస్కరించవలెను)

కలశావాహనమ్

(పెద్ద కలశపాత్రకు పసుపుపూసి గంధము, కుంకుమ లతో అలంకరించి ఉంచవలెను)

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః , కణ్ఠే రుద్రః సమాశ్రితః ।
మూలే తత్ర స్థితో బ్రహ్మా, మధ్యే మాతృగణాస్మృతాః ॥

ఇతి కలశం సంస్థాప్య I (పీఠము మధ్యలో తములపాకు వేసి దానిపై కలశమును ఉంచవలెను.)

శ్లో॥ గఙ్గేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి ।
నర్మదే సిన్ధు కావేర్యా జలేస్మిన్ సన్నిధిం కురు ॥

(కలశంలో ఉదకమును నింపవలెను.)

శ్లో॥ చన్దనం సర్వ గన్ధాఢ్యం కర్పూరేణ సుసంయుతమ్ ।
కస్తూరీ కుఙ్కుమోపేతం కుమ్భేస్మిన్ ప్రక్షిపామ్యాహమ్ ॥

(కలశములో గంధమును వేయవలెను.)

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ శుభ్రాన్ శాలీయాన్ తణ్డులాన్ శుభాన్ ।
హరిద్రా కుమ్కుమోపేతాన్ కలశే ప్రక్షిపామ్యాహం ॥

(కలశములో అక్షతలు, పూలు వేయవలెను.)

కలశే పూగీఫలాని నిక్షిప్య। (కలశంలో రెండు వక్కలను వేయవలెను).

కలశే హిరణ్యం నిక్షిప్య । (కలశంలో సువర్ణము లేదా రూపాయి బిళ్ళ వేయవలెను).

కలశే పఞ్చపల్లవాని నిక్షిప్య । (కలశములో పంచపల్లవములు లేదా లేత మామిడిఆకులు వేయవలెను. పంచపల్లవములు అనగా మామిడి, రావి, జువ్వి, మేడి, మఱ్ఱి వృక్షముల లేత ఆకులు)

కలశస్యోపరి నారికేళం నిక్షిప్య । (కలశము పైన కొబ్బరికాయ లేదా కొబ్బరి బొండామును అడ్డముగా తల తూర్పువైపుగా ఉండేటట్లుగా పెట్టవలెను. ఇదియే సంప్రదాయము)

కఞ్చుకం నిధాయ । (కలశపాత్ర మూతిపై ఎఱ్ఱని రవిక గుడ్డను ఉంచవలెను).

శ్లో॥ క్షీరోదార్ణవ సమ్భూతే కమలే కమలాలయే ।
సుస్థిరాభవ మేగేహే సురాసుర నమస్కృతే ॥

(ఇంతకు ముందు పంచామృతాలతో శుద్ధి పరచిన అమ్మవారి ప్రతిమను (లేదా రూపు) ఆ కలశమునకు ముందువైపున ఒక తములపాకు మీద ఉంచవలెను)

అస్మిన్ కలశే, అస్యాం ప్రతిమాయాఞ్చ, సాఙ్గాం సాయుధాం భర్తృ పుత్ర పరివార సమేతాం వరలక్ష్మీ మావాహయామి స్థాపయామి పూజయామి ।

కలశస్య పురతః మహాలక్ష్మీ మహాకాళీ మహాసరస్వతీ దేవతాం ఆవాహయేత్ (కలశానికి ముందున దక్షిణాన ప్రారంభించి ఉత్తర సమాప్తిగా – వరుసగా సరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి)

సరస్వతి– శ్లో॥ వాణీ సర్వజగద్ధాత్రీ సర్వవిద్యాప్రదాయినీ ।
జిహ్వాగ్రే వస మే దేవి సుస్థిరా కమలాసనే ॥

సరస్వతీ మావాహయామి స్థాపయామి పూజయామి | (పైవలెనే తాంబూలమును కలశమునకు ముందున కొంచెం మనకు కుడి వైపుగా పెట్టవలెను)

మహాలక్ష్మి– శ్లో॥ క్షీరాబ్ధి పుత్రికే దేవి సర్వదేవ సుపూజితే ।
మత్పూజాం గృహ్ణ దేవేశి సుస్థిరా కమలాసనే ॥

మహాలక్ష్మీ మావాహయామి స్థాపయామి పూజయామి | (పైవలెనే తాంబూలమును కలశమునకు ముందున సరస్వతీ తాంబూలమునకు ఎడమవైపున (ఉత్తర దిశను) పెట్టవలెను)

గౌరి – **శ్లో॥ గౌరీం సువర్ణ వర్ణాభాం స్వర్ణపద్మ సువాసినీమ్ ।**
పాశాఙ్కుశ ధరాం భూతిధరాం ధ్యాయామి వల్లభామ్ ॥

గౌరీ మావాహయామి స్థాపయామి పూజయామి I (పైవలెనే తాంబూలమును మహాలక్ష్మీ తాంబూలమునకు ఎడమవైపున (ఉత్తర దిశను) పెట్టవలెను)

శ్లో॥ దేవేశి భక్త సులభే సర్వావరణ సంయుతే ।
యావత్త్వాం పూజయిష్యామి తావత్త్వం సుస్థిరాభవ ॥

పూజా విధానము

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీ వరలక్ష్మీ దేవతా ముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం శ్లోక శ్రీ సూక్త విధానేన శ్రీ వరలక్ష్మీ దేవతా యావచ్ఛక్తి ధ్యానావానాది షోడశోపచార పూజాం కరిష్యే॥

(నీటిని ఉద్ధరణితో కుడిచేతి వేళ్ళమీదుగా పళ్ళెము లోనికి విడువవలెను)

తదఙ్గ కలశారాధనం కరిష్యే । (ఉద్ధరణితో నీళ్ళు కుడిచేతి వ్రేళ్ళకణుపుల మీదుగా ఒక పళ్ళెంలోకి విడువవలయును.)

కలశం గన్ధపుష్పాక్షతైః అభ్యర్చ్య ।

(ఒక చిన్న రాగి లేదా ఇత్తడి లేదా కంచు లేదా వెండి లేదా బంగారు పాత్రలోకి నీటిని నింపి పీఠమునకు ముందు నేలమీద ఒక తములపాకు వేసి, దాని పైన ఉంచవలయును. పాత్రకు మూడు వైపుల గంధము పెట్టి దానిమీద కుంకుమ, అక్షతలను అలంకరించవలయును. పాత్రలోని జలములో అక్షతలను సువాసన గల పుష్పములను, ఒక తములపాకును వేయవలయును. కలశపాత్ర పైన కుడి అరచేతిని బోర్లించి ఉంగరపు వేలిని నీటిలో ముంచి ఈ క్రింది శ్లోకమును చదువ వలయును)

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుఃకణ్ఠే రుద్రస్సమాశ్రితః ।
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాస్మృతాః ।
కుక్షౌతు సాగరాః సర్వేసప్తద్వీపా వసున్ధరా ।
ఋగ్వేదోఽథ యజుర్వేదః సామవేదో హ్యథర్వణః ।

అఙ్గైశ్చ సహితాః సర్వే కలశామ్బు సమాశ్రితాః ।
గఙ్గేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి ।
నర్మదే సిన్ధు కావేర్యా జలేస్మిన్ సన్నిధిం కురు ।
ఆయాన్తు శ్రీ వరలక్ష్మీ పూజార్థం మమ దురితక్షయ కారకాః ॥

(తములపాకుతో కలశ పాత్రలోని నీటిని ఈ క్రింది వాచకములను చదువుతూ పూజా ద్రవ్యముల మీద, అమ్మవారి ప్రతిమ మీద, తన శిరము మీద చల్లుకొనవలెను.)

కలశోదకేన పూజాద్రవ్యాణి సమ్ప్రోక్ష్య। (పూజా ద్రవ్యముల మీద)

దేవం సమ్ప్రోక్ష్య। (పసుపు గణపతి మీద)

ఆత్మానఞ్చ సమ్ప్రోక్ష్య। (తన శిరము మీద)

వరలక్ష్మీదేవతా ప్రాణప్రతిష్ఠ

తదఙ్గ ప్రాణప్రతిష్ఠాపనం కరిష్యే |

(ఒక తములపాకును కలశములోని నీటిలో ముంచి తీసి, అమ్మవారి ప్రతిమ పైన ఆచ్ఛాదనగా పట్టుకొని క్రింది శ్లోకమును చదువవలెను.)

శ్లో॥ శిరః శ్రోత్రం తథా నాసామోష్ఠం జిహ్వాం తథైవచ ।
కణ్ఠం కుక్షిఞ్చ హృదయం కటి బాహూ తథాఙ్గుళీన్ ।
ఊరూ జానూచ పాదాన్తం తత్తన్యాసం వినిర్దిశేత్ ॥

(తములపాకును కలశములో ఉంచవలెను)

శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః।

స్థిరాభవన్తు | (అక్షతలు, పుష్పములను అమ్మవారి మీద ఉంచవలెను.)

వరదాభవన్తు | ((పైవలెనే)

సుముఖీభవన్తు | (పై వలెనే)

సుప్రసన్నా భవన్తు | (పైవలెనే)

స్థిరాసనం కుర్వన్తు | (పైవలెనే)

శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తః సుముహూర్తోస్తు II

ప్రాణప్రతిష్ఠాపన కాలే నైవేద్యం సమర్పయామి |

(ఏదైనా పండును ఒక పళ్ళెములో ఉంచి, అమ్మవారి ఎదురుగా పెట్టి నివేదించ వలెను. పూర్వములో చేసినట్లే. పండు మీద)

ప్రోక్ష్య (కలశము లోని నీటిని చల్లి), పరిషిచ్య (చట్టూ నీటిని త్రిప్పి)

శ్లో॥ నమోనమః పుణ్డరీకాక్ష గోవిన్ద వాసుదేవ జనార్దన ।
మయార్పితం ఇదం ద్రవ్యం పవిత్రం కురు సర్వదా ॥

సపరివార శ్రీ వరలక్ష్మీ దేవ్యై నమః ఫలం నివేదయామి |

(క్రింది ఒక్కొక్క వాచకమును చదువుతూ తములపాకుతో అమ్మవారికి ప్రసాదమును ఒక్కొక్క మారు చూపవలెను [మొత్తం ఐదు మారులు].)

ప్రాణాత్మనేనమః, అపానాత్మనేనమః, వ్యానాత్మనేనమః, ఉదానాత్మనేనమః, సమానాత్మనేనమః

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. (ఉద్ధరణితో కలశజలమును తీసి అమ్మవారికి చూపి ముందు పళ్ళెములో విడువవలెను.)

హస్తౌ ప్రక్షాళయామి। (పై వలెనే)

పాదౌ ప్రక్షాళయామి। (పై వలెనే)

శుద్ధాచమనీయం సమర్పయామి। (పై వలెనే)

పూజా ప్రారంభము

ధ్యానం– **శ్లో॥ పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే ।**
నారాయణ ప్రియే దేవీ సుప్రీతాభవ సర్వదా ॥
క్షీరోదార్ణవ సమ్భూతే కమలే కమలాలయే ।
సుస్థిరాభవ మేగేహే సురాసుర నమస్కృతే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | ధ్యాయామి |
(నమస్కరించి పుష్పాక్షతలను అమ్మవారి ప్రతిమ పైన ఉంచవలెను.)

ఆవాహనం– **శ్లో॥ సువర్ణ వర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజామ్ ॥**
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆహ్వాయ ॥

శ్లో॥ సర్వ మఙ్గళ మాఙ్గళ్యే విష్ణువక్షః స్థలాలయే ।
ఆవాహయామి దేవిత్వాం సుప్రీతాభవ సర్వదా ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | ఆవాహయామి |
(నమస్కరించి పుష్పాక్షతలను అమ్మవారి ప్రతిమ పైన ఉంచవలెను.)

ఆసనం– **శ్లో॥ తాం మ ఆహ్వాయ హే దేవ లక్ష్మీం దివ్యాం అనన్యగామ్ ।**
యస్యాన్తు ప్రాప్నుయాం హేమగాం అశ్వాన్ పురుషానహమ్ ॥

శ్లో॥ సూర్యాయుత నిభస్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితమ్ ।
సింహాసన మిదం దేవి స్థీయతాం సురపూజితే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | రత్న సింహాసనం సమర్పయామి |
(నమస్కరించి పుష్పాక్షతలను అమ్మవారి ప్రతిమ పైన ఉంచవలెను.)

అర్ఘ్యం– **శ్లో॥ హయపూర్వాం రథమధ్యాం గజనాద ప్రబోధినీమ్ ।**
ఉపాహ్వయే శ్రియం దేవీం సా శ్రీర్మాం జుషతాం సదా ॥

శ్లో॥ శుద్ధోదకఞ్చ పాత్రస్థం గన్ధపుష్పాది మిశ్రి తమ్ ।
అర్ఘ్యం దాస్యామి తే దేవి గృహాణ సురపూజితే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | హస్తయోః అర్ఘ్యం సమర్పయామి |
(కలశములోని నీటిని ఉద్ధరణితో అమ్మవారికి చూపించి, ఒక పళ్ళెములో విడువవలెను.)

పాద్యం– **శ్లో॥ కాం సుస్మితాం హేమవర్ణాం ఆర్ద్రాం జ్యోతి స్స్వరూపిణీమ్।**
తృప్తాం పూజాదిభిః భక్తాం తర్పయన్తీం వరాదిభిః ॥

శ్లో॥ సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవమ్ ।
పాద్యం గృహాణ దేవి త్వం సర్వదేవ నమస్కృతమ్ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః I పాదయోః పాద్యం సమర్పయామి I
(కలశములోని నీటిని ఉద్ధరణితో అమ్మవారికి చూపించి, ఒక పళ్ళెములో విడువవలెను.)

ఆచమనీయం– **శ్లో॥ చన్ద్రప్రభాం యశోభాసాం ఉదారాం దేవపూజితామ్ ।**
పద్మినీమీం శుభాంలోకే ప్రపద్యే శరణం శ్రియమ్ ॥

శ్లో॥ సువర్ణ కలశానీతం చన్దనాగరు సంయుతమ్ ।
గృహాణాచమనం దేవి మయాదత్తం శుభప్రదే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | ముఖే ఆచమనీయం సమర్పయామి |

(కలశములోని నీటిని ఉద్ధరణితో అమ్మవారికి చూపించి, ఒక పళ్ళెములో విడువవలెను.)

పఞ్చామృత స్నానమ్ :

(తములపాకును కాని, లేత మామిడిఆకును కాని పంచామృతములలో ఒక్కొక్క దానిలో ముంచి తీసి, స్నపయామి అన్నప్పుడు, అమ్మవారిపై ఒక్కొక్కమారు చిలుకరించవలెను.)

ఆవుపాలు – **శ్లో॥ దుగ్ధం కామదుఘోత్పన్నం దేవానాం ప్రీతిదాయకమ్ ।**
తదర్పయామి హే దేవీ సర్వపాపాపనుత్తయే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | గోక్షీరేణ స్నపయామి | ఆవుపాలతో.

ఆవు పెరుగు– **శ్లో॥ చన్ద్ర ఖణ్డసమం దివ్యమానీతం దధి సాగరాత్ ।**
పాపాపనోదనార్థాయ దధే త్వాం ప్రక్షిపామ్యాహమ్ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | దధ్నా స్నపయామి || ఆవుపెరుగుతో.

ఆవునేయి– **శ్లో॥ కృత పితృమనుష్యాణాం దేవానాం ప్రీతిదాయకమ్ ।**
కామధేనోస్సముద్భూతం ప్రతప్త నవనీతజమ్ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | ఆజ్యేన స్నపయామి || ఆవునేతితో.

తేనె– **శ్లో॥ మధుభ్రమర సంఘృష్టం నానాపుష్ప రసోద్భవమ్ ।**
ఆరోగ్యైశ్వర్య పుష్టీనాం ప్రదాత్రీం సర్వపాపహామ్ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | మధునా స్నపయామి | తేనెతో.

శర్కర– **శ్లో॥ ఇక్షోర్వికారాః సిత శర్కరాశ్చ । సమస్త దేవర్షి గణ ప్రియాశ్చ ।**
పఞ్చామృతే షేక తయా ప్రసిద్ధాః । తాశ్శర్కరానో విదధాతు సౌఖ్యమ్ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | శర్కరయా స్నపయామి | చక్కెరతో.

కొబ్బరినీళ్ళు– **శ్లో॥ నారికేళ సముద్భూతం నిర్మలం మధురోదకమ్ ।**
షేచయామి తవప్రీత్యై లక్ష్మీదేవి నమోస్తుతే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । నారికేళోదకేన స్నపయామి । కొబ్బరినీటితో.

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । పఞ్చామృత స్నానం సమర్పయామి ।

శుద్ధోదకం– **శ్లో॥ భానువర్ణే బిల్వ భూజః తపసస్తే అధ్యజాయత ।**
తవానుకమ్పయా దేవి వనస్పతి ఫలానివై ।
అభ్యన్తరాశ్చ బాహ్యాశ్చాఽ లక్ష్మీః సర్వానుదన్తు మే ॥

శ్లో॥ గఙ్గాజలం మయానీతం మహాదేవ శిరః స్థితమ్ ।
శుద్ధోదక స్నానమిదం గృహాణ విధుసోదరి ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । పఞ్చామృత స్నానానన్తరం శుద్ధోదకేన స్నపయామి। కలశములోని నీటితో.

స్నానానన్తరం ఆచమనీయం సమర్పయామి । (కలశములోని నీటిని ఉద్ధరణితో అమ్మవారికి చూపించి, ఒక పళ్ళెములో విడువవలెను.)

ఉష్ణోదక స్నానం– **శ్లో॥ ఉష్ణోదకం మయానీతం పవిత్రం శుభదాయకమ్ ।**
స్నానం కురు మహాదేవి సర్వ సౌభాగ్యదాయినీ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । ఉష్ణోదకేన దివ్యమంగళ స్నానం సమర్పయామి । ఆచమనీయం సమర్పయామి ।]

కేశ ధూపం– కృష్ణాగరు ధూపేన కేశధూపనం సమర్పయామి ।
(సాంబ్రాణి ధూపమును చేతితో అమ్మవారివైపు వీయవలెను.)

వస్త్రమ్ – **శ్లో॥ ప్రాప్నోతు మాం దేవసఖ్యః కీర్తిశ్చమణినా సహ ।**
అస్మిన్ లోకేచ జాతోస్మిన్ కీర్తిమృద్ధిం దదాతు మే ॥

శ్లో॥సురార్చితాఙ్ఘ్రి యుగళే దుకూల వసన ప్రియే ।
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ హరివల్లభే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః । కఞ్చుక సహిత వస్త్రయుగ్మం సమర్పయామి ।

(అమ్మవారికి చీర, రవికె, అంచులకు పసుపు పెట్టి, కుంకుమతో పాటు సమర్పించవలెను. కుదరకపోతే రెండు పత్తి ముక్కలకు గంధముతో కుంకుమను పూసి సమర్పించుట ఆచారము)

వస్త్రయుగ్మ ధారణానంతరం ఆచమనీయం సమర్పయామి | (కలశములోని నీటిని ఉద్ధరణితో అమ్మవారికి చూపించి, ఒక పళ్ళెములో విడువవలెను.)

యజ్ఞ సూత్రం– **శ్లో॥ క్షుత్పిపాసామలాం జ్యేష్ఠాం నాశయామ్యహ శ్రియమ్ ।**
అసమృద్ధిం అభూతిఇచ్చ సర్వాన్నిర్ణుద మే గృహాత్ ॥

శ్లో॥ తప్త హేమకృతం సూత్రం ముక్తాదాయ విభూషితమ్ ।
ఉపవీతమిదం దేవి గృహాణత్వం శుభప్రదే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | యజ్ఞసూత్రం సమర్పయామి |

(పత్తితో చేసిన పూసల దండవంటి యజ్ఞోపవీతమును గంధము, కుంకుమలతో అలంకరించి సమర్పించుట ఆచారము.)

యజ్ఞసూత్ర ధారణానంతరం ఆచమనీయం సమర్పయామి I (కలశములోని నీటిని ఉద్ధరణితో అమ్మవారికి చూపించి, ఒక పళ్ళెములో విడువవలెను.)

కణ్ఠసూత్రం– **శ్లో॥ మాఙ్గల్యం స్వర్ణదం శుభం స్త్రీణాం సౌభాగ్య కారిణ ।**
ఇదం ధార్యం తవగళే మహాలక్ష్మీ శుభప్రదే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః I కంఠాభరణ స్వరూప దివ్య మాంగల్య సూత్రం సమర్పయామి I (కంఠ సూత్రమును సమర్పించవలెను)

హరిద్రాచూర్ణం– **శ్లో॥ హరిద్రాఇచ్చ మయానీతం దేవకల్యాణదాయినీ ।**
సౌభాగ్యవర్ధనీ నిత్యం గృహాణ హరివల్లభే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | హరిద్రాచూర్ణం సమర్పయామి | (పసుపును అమ్మవారిపై చిలుకరించవలెను)

కుంకుమ– **శ్లో॥ కుఙ్కుమం శోభనం దివ్యం సర్వదా మఙ్గళప్రదమ్ ।**
మయానీతం మహాదేవి తుభ్యం దాస్యామి సుందరి ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః | కుంకుమం సమర్పయామి | (కుంకుమను అమ్మవారిపై చిలుకరించవలెను)

ఆభరణములు– **శ్లో॥ రత్నకఙ్కణ కేయూర ముక్తా హారాదికానిచ ।**
సుప్రసన్నే మహాలక్ష్మీ భూషణాని గృహాణ మే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । పాదాంగుళ్యాభరణ హార నూపుర కేయూర కటక కాంచీ దామాది దివ్య రత్నాభరణాని సమర్పయామి ।

(సువర్ణ రజతా భరణములు సమర్పించవలెను)

గంధం– **శ్లో॥ గన్ధద్వారాన్దురా ధర్షాం సదా పుష్పాం కురీషిణీమ్ ।**
సర్వభూతేశ్వరీం లక్ష్మీం ఇహ దేవీం ఉపాహ్వయే ॥

శ్లో॥కర్పూరాగరు కస్తూరీ రోచనాది భిరన్వితమ్ ।
గన్ధం దాస్యామ్యహం దేవీ ప్రీత్యర్థం ప్రతి గృహ్యతామ్ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । శ్రీ గంధం సమర్పయామి ।

(కలశజలముతో నూరిన శ్రీ చందన లేపనమును సమర్పించవలెను)

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దేవీ శాలీయాన్ తణ్డులాన్ శుభాన్ ।
హరిద్రా కుఙ్కుమోపేతాన్ గృహ్యతా మబ్ధిపుత్రికే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । అక్షతాన్ సమర్పయామి । (అక్షతలను అమ్మవారిపై వేయవలెను. చల్లరాదు.)

సిందూరం– **శ్లో॥ సిన్దూరం శుభదం దివ్యం మహాశక్తి ప్రియం సదా ।**
ప్రయచ్ఛామి మహాదేవీ సర్వ సౌభాగ్యదాయినీ ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః । సిందూరం సమర్పయామి । (సిందూరమును అమ్మవారికి శిరముపై అంటించవలెను)

పరిమళ ద్రవ్యములు– **శ్లో॥ సుగన్ధం శీతలం శుభ్రం నానాగన్ధ సమన్వితమ్ ।**
